జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
బుధవారం | 7 | జనవరి | 2026 ◆ పేజీలు : 5

# జిల్లాలో పుష్కలంగా యూరియా స్టాక్

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- 11,817 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉంది
- యూరియా స్టాక్ పై పత్రిక ప్రకటన విడు దల చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** జిల్లాలో యూరియా స్టాక్ పై దుష్ప్రచారాలను రైతులు నమ్మవద్దని, జిల్లాలో యాసంగి సాగుకు అవసరమైన మేర స్టాక్ పుష్కలంగా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ప్రైవేట్ డీలర్ల

మిగతా 2 లో...




# చిత్తడి నేలలు (వెట్ ల్యాండ్) నోటిఫికేషన్ కు పటిష్ట కార్యాచరణ

- చిత్తడి నేలలు (వెట్ ల్యాండ్) పరిరక్షణతో పర్యావరణానికి మేలు
- వెట్ ల్యాండ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** చిత్తడి నేలలు (వెట్ ల్యాండ్) నోటిఫికేషన్ కు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన వెట్ ల్యాండ్ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ తో కలిసి పాల్గొన్నారు.వెట్ ల్యాండ్ కమిటీ బాధ్యతలు, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను జిల్లా అటవీ అధికారి వివరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నోటిఫికేషన్ జారీలో వెట్ ల్యాండ్ పరిమితి, జోన్ ఔట్ ఏరియా స్పష్టంగా తెలిసేలా సర్వే డిపార్ట్మెంట్ సహకారంతో కోఆర్డినేట్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. రెవెన్యూ గ్రామాలలో చిత్తడి నేలను పరిధిలో

మిగతా 2 లో...



# కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్

- చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన చర్యలు

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** కోడి పందేలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని చట్టాన్ని ఉల్లంఘించి ఎవరైనా కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు జరగకుండా తీసుకుంటున్న చర్యలలో భాగంగా గతంలో కోడిపందేలు, పేకాట స్థావరాలు నిర్వహించిన వారిని బైండోవర్ చేయాలని, అదేవిదంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. టాస్క్ ఫోర్స్, నిఘా విభాగాలు ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి కోడిపందాలను కట్టడి చేయాలని ఆదేశించారు. చైనా మాంజా విక్రయించిన,వినియోగించిన చర్యలు పక్షులతో పాటు, ప్రజలకు ప్రమాదకరంగా

మిగతా 2 లో...

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

## ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** మంగళవారం మధ్యాహ్నం సమయంలో రఘునాథపాలెం పోలీసుల ఆధ్వర్యంలో కోయచిలక క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ఆటో లో వస్తున్న వారు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా ఆటోను వెంబడించి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోని విచారించగా మూడు రోజుల క్రితం 02.01.2026న రేగుల చిలక గ్రామ పరిధిలో తెల్లబోయిన రాంబాబు ఇంటిలో మధ్యాహ్నం సమయంలో ముందస్తు పదకం ప్రకారం ముదిగొండ మండలం, ముత్తారం గ్రామానికిన్ చెందిన లంజపల్లి శేకర్ @ టోనీ, రేగులచేలక గ్రామానికి చెందిన జంగా వెంకన్న మరియు కోయచేలక గ్రామానికి చెందిన కొరకొప్పుల నవీన్ అనుముగ్గురు వ్యక్తులు రాంబాబు ఇంటికి వెళ్లి తలుపులు పగలగొట్టి ఇంటిలోకి వెళ్లి బీరువా

మిగతా 2 లో...

# 15వ బెటాలియన్ లో ఘనంగా ఇంటర్ కంపెనీ స్పోర్ట్స్ మీట్



**సత్తుపల్లి జనవరి06(ప్రజా జ్యోతి):** 15వ బెటాలియన్ బి గంగారం లో ఘనంగా ఇంటర్ కంపెనీ స్పోర్ట్స్ మీట్–2026కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ శ్రీ అనుదీప్ దురిశెట్టి ఐ.ఏ.ఎస్. హాజరై క్రీడా వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీలకు చెందిన పోలీస్ సిబ్బంది కంటింజెంట్ కవాతు నిర్వహించినారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది ఉద్యోగ పరంగా ఎదుర్కొనే ఒత్తిడిని తగ్గించడం, ఇలాంటి క్రీడా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ ఆటల ద్వారా సిబ్బందిలో ఉత్సాహం, స్ఫూర్తి పెరుగుతుందని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది నిర్వహించిన కవాతు

మిగతా 2 లో...

## జిల్లాలో పుష్కలంగా యూరియా స్టాక్

(మొదటి పేజీ తరువాయి...)

వద్ద అందుబాటులో ఉంచి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో 11 వేల 817 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని,ఇప్పటివరకు రైతులకు 25 వేల 773 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ప్రతి మండలంలో సొసైటీలు,ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలను అందుబాటులో ఉంచడమే కాకుండా, సకాలంలో సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

మారిన చైనా మాంజాను ఎవరైనా విక్రయించిన,వినియోగిస్తేకఠినంగా వ్యవహారిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సంక్రాతి పండుగ సమిపిస్తున్న వేళ యువత గాలి పటాలను ఎగుర వేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో యువత అధికంగా చైనా మాంజా ఉపయోగించి గాలి పటాలను ఎగుర వేయడం ఆసక్తి కనబరుస్తారు. కాని యువత వినియోగించే చైనా మాంజా ( సింథటిక్ దారం, గాజు పొడి) చాలా ప్రమాదకమని, ఈ దారాన్ని ఉపయోగించడం ద్వారా పక్షుల గొంతు, రెక్కలు తెగిపోవడం, మనుషులకు గాయాలు కావడం జరుగుతుంది.ఎవరైనా చైనా మాంజా విక్రయించిన వినియోగించిన జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. చట్టవిరుద్ధమైన చైనా మాంజా నియంత్రణ కై ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎవరైనా చైనా మాంజా విక్రయాలకు పాల్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

## 15వ బెటాలియన్ లో ఘనంగా ఇంటర్ కంపెనీ స్పోర్ట్స్ మీట్

(మొదటి పేజీ తరువాయి...)



తనను ఎంతగానో ఆకర్షించిందని,ఈ స్పోర్ట్స్ మీట్ ను పోలీస్ సిబ్బంది క్రీడా స్ఫూర్తితో ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కల్లూరు ఏసీపీ, వసుందర యాదవ్ కమాండెంట్ యస్. పెద బాబు , మరియు అడిషనల్ కమాండెంట్ ఏ అంజయ్య , అసిస్టెంట్ కమాండెంట్ యస్. శ్రీధర్ రాజా, బి. వేణు గోపాల్ రెడ్డి ఏవో వి. అశోక్ కుమార్ , ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, మినిస్టీరియల్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.



## అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి...)

పగలగొట్టి అందులోని రూ.7,30,740/- లక్షల విలువ గల 114 గ్రాముల బరువు గల బంగారపు వస్తువులు దొంగిలించగా , వారి వద్ద నుండి ఈ రోజు 7,30,740 లక్షల విలువగల బంగారు నగలు, ఒక ఆటో ని స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగినది. నిందితుని వివరాలు A1. లంజపల్లి శేకర్ @టోనీ తండ్రి నాగేశ్వరరావు,వయసు 30 సం,,రాలు, వృత్తి ఆటో డ్రైవర్ ముత్తారం గ్రామం, ముదిగొండ మండలం. గతం లో ఇతని పై వైరా, ఖమ్మం రూరల్,జగ్గయ్యపేట లలో దొంగతనం మరియు చైన్ స్నాచింగ్ కేసులు ఉన్నాయి.) A2. జంగా వెంకన్న S/o వీరయ్య, వయ్యస్సు 37 సం, నివాసం రేగులచేలక గ్రామం,రఘునాథపాలెం మండలం.A3. కొరకోప్పుల నవీన్ ఈ కేసుని ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన రఘునాథపాలెం సీఐ.ఎండీ.ఉస్మాన్ షరీఫ్ ని,ఎస్సై లు జి.నరేష్ ఎం.తేజేశ్వర్ రెడ్డి,సిబ్బంది ఎస్.రవి కుమార్( హెచ్ సి -344), కె. సంజీవ్ కుమార్( హెచ్ సి 1254),శ్రీనివాసులు(పి సి -1029) పోలీస్ స్టేషన్ సిబ్బందిని సీపీ .సునీల్ దత్తు ఐపీఎస్, ఖమ్మం ఎస్.వి.రమణమూర్తి ఏసీపీ ఖమ్మం టౌన్ అభినందించారు.

## చిత్తడి నేలలు (వెట్ ల్యాండ్) నోటిఫికేషన్ కు పటిష్ట కార్యాచరణ

(మొదటి పేజీ తరువాయి...)

వచ్చే పట్టా భూముల సర్వే నెంబర్లు స్పష్టంగా తెలిసేలా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు.చిత్తడి నేలలు నోటిఫికేషన్ ద్వారా భూమి యాజమాన్యం ఎట్టి పరిస్థితుల్లో మారదని, రైతులు, భూ యాజమాన్యులు ఎవరు అనవసర ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. చిత్తడి నేలల్లో కొని పరిమితులు మాత్రమే అమలు చేయడం జరుగుతుందని అన్నారు. చిత్తడి నేలల భూ స్వభావ మార్పు చేయరాదని, నిర్మాణ వ్యర్థాలు, ఇతర వ్యర్థాలు వేసేందుకు ఉపయోగించవద్దని, శుద్ధి చేయని వ్యర్థాలను విడిచి పెట్టడానికి వీలు లేదని అన్నారు.నీటి వనరుల ఎఫ్.టి.ఎల్.లో పట్టా భూములు ఏమైనా ఉంటే వరద లేని సమయాల్లో మాత్రమే వ్యవసాయం చేసుకోవడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. జి.ఐ.ఎస్. కో ఆర్డినేట్స్ ఏర్పాటు చేసిన తర్వాత వెట్ లాండ్ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, ఎంపిడిఓ సమన్వయం చేసుకుంటూ గ్రామ సభ నిర్వహించి ప్రక్రియ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. చిత్తడి నేలల్లో అనేక రకాల మొక్కలు, పక్షులు, జంతువులు ఆవాసాలను ఏర్పర్చుకుంటాయని అన్నారు. తడి భూముల లోకి కాల్వ సహజ ప్రవాహంలో మానవ జోక్యాన్ని గుర్తించాలని, తడి భూములను రక్షించేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ శాఖ సర్వే అధికారులతో సమన్వయం చేసుకుంటూ చిత్తడి నేలల్లో ఉన్న ఆక్రమణలను గుర్తించాలని అన్నారు. జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ నది, చిత్తడి భూముల సంరక్షణ కోసం ప్రభుత్వం కొన్ని నిబంధనలు ప్రవేశపెట్టిందని, వెట్ ల్యాండ్ గుర్తింపు, సంరక్షణ కోసం జిల్లా వెట్ ల్యాండ్ కమిటీ కలెక్టర్ చైర్ పర్సన్ గా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చిత్తడి భూముల నోటిఫికేషన్ వల్ల ఎవరికి ఎటువంటి నష్టం ఉండదని అన్నారు. ప్రస్తుతం చిత్తడి నేలల్లో జియో ట్యాగింగ్ చేస్తున్నామని అన్నారు.చిత్తడి నేలల జోన్ ఆఫ్ ఇన్ఫ్లుయెన్స్ భూములలో ఎటువంటి ల్యాండ్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, రెసిడెన్షియల్ నిర్మాణాలు, నూతన పరిశ్రమల ఏర్పాటు అనుమతించరని, 100 పశువుల వరకు మేతకు, 5 కమ్యూనిటీ ఫిషింగ్ కార్యక్రమాలకు, స్థానిక సాంస్కృతిక కార్యక్రమాలకు అనుమతి ఉంటుందని అన్నారు.ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, ఎఫ్డిఓ మంజుల, తహసీల్దార్లు, ఫారెస్ట్,ఇరిగేషన్,రెవెన్యూ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## ఒత్తిడితో.. చిత్తవకండి...

- చిత్తం సరిగా ఉంటే ఒత్తిడి దూరం
- మహిళల్లోనే ఒత్తిడి ఎక్కువ
- యోగ, మెడిటేషన్‌తో ఒత్తిడిని జయించవచ్చు



**ప్రస్తుతం ప్రతి ఒక్కరిపైనా ఏదో విధమైన ఒత్తిడి ఉంటోంది. సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, వ్యక్తిగత కారణాలతో ఒత్తిడి బాగా ఉంటోంది. చుట్టూ ఉండే పరిస్థితులు కూడా అనుకూలించడంలేదు. పరిణామాలు కూడా శరవేగంగా మారుతున్నాయి. ఒత్తిడి చాలా ప్రమాదకరంగా కూడా మారుతోంది. స్ట్రెస్‌పై ఎంత అవగాహన కలిగి ఉంటే అంత మంచిదని కూడా వైద్యవర్గాలు పేర్కొంటున్నాయి.**

ప్రజాజ్యోతి డెస్క్ న్యూస్



### పని చేసే చోట...

పనిచేసే చోట చాలా ఒత్తిడి ఉంటుంది. తప్పించుకుంటే ఏదీ లేదు గాని, భాధ్యతగా ఉంటే మాత్రం ఒత్తిడి తప్పదు. అయితే భాధ్యతలు వహించే వారికి వాటిని తట్టుకునే నైపుణ్యం ఉంటే ఎంతటి పనినైనా, ఎన్ని పనులనైనా సులభంగా చేయగలరు.

### మహిళల్లోనే ఎక్కువ...

మహిళలపై ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఉదయం లేచిన దగ్గర్నుంచి. నిద్ర పోయేంతవరకు చాలా మందికి విశ్రాంతి ఉండదు. పిల్లల చదువులు, ఆడపిల్లల వివాహాలు, ఉద్యోగాలు, ఇంటి నిర్వహణ, ఉద్యోగం ఇలా అనేక అంశాలలో వారు ఒత్తిడికి గురవుతారు. ముఖ్యంగా వ్యయసాయ దారులలో 58 శాతం మంది ఒత్తిడితో సతమతమవుతున్నారని అంచనా, అలాగే అర్థిక లావాదేవీలు నిర్వహించేవారిలో 50 శాతంమంది, మహిళలు 75 శాతం మంది. ఉద్యోగులు 50 నుంచి 60 శాతం మంది. వివిధ వృత్తుల వారు 60 శాతం మేరకు, విద్యార్థులు 30 నుంచి 40 శాతం మంది ఒత్తిడికి గురవుతున్నట్లు ప్రైవేట్ అంచనాలు ఉన్నాయి.

### మెదడు కూడా కుంగుతుంది...

స్ట్రెస్ వల్ల మెదడు కూడా స్వల్పంగా కుంగుతుందని తాజాగా ప్రచురితమైన న్యూరాలజి జర్నల్‌లో వచ్చిన పరిశోధన వ్యాసం ద్వారా స్పష్టమయింది. మధ్యవయసుగల స్వచ్ఛంద కార్యకర్తలపై చేసిన పరిశోధనలో మెమరీ టెస్ట్‌లో స్ట్రెస్ హార్మోన్ ఇండికేటర్ తక్కువా ఉన్నట్లు కనుగొన్నారు.

దీంతో స్ట్రెస్ అనేదానిని మొలకలోనే తొలగించుకోక పోతే అది దీర్ఘకాల జీవనంపై ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. స్ట్రెస్-మెదడు మధ్య కొంత ఘర్షణ ఉంటుందని చెబుతున్నారు.

### ఏం చేస్తే...

ఒత్తిడికి దూరంగా ఉండేందుకు మంచిగా నిద్ర పోవాలి, నిద్ర పోయే సమయంలో కూడా గజిబిజి గందరగోళాల మధ్య కాకుండా మంచి ప్రదేశంలో విశ్రమించండి. శ్వాసను గట్టిగా పీల్చి వదలండి. మైండ్‌సెట్‌ను పాజిటివ్‌గామలచుకోండి. సాంకేతిక పరమైన అంశాలపై ఏకధాటిగా పనిచేయకండి. పాజిటివ్‌గా ఉండండి. ఏ విషయం గురించి కూడా అతిగా ఆలోచించకండి. ఒత్తిడి ఉన్నట్లయితే ప్రశాంత వాతావరణంలోకి వెళ్ళండి. దేవాలయాలకు వెళ్ళండి.

పదిమంది ఉన్న చోటకు వెళ్ళి



కూర్చోండి. ఒంటరిగా ఆలోచనలు చేయవద్దు. మీ మనసుకు ఏదైనా భారంగా ఉండే ఉంటే అంశం ఉంటే దానిని సన్నిహితులతో పంచుకోండి. వారు ఇచ్చే సలహాలను పాటించండి.

మీరు నియంత్రణ చేయలేని విషయాలు ఉంటే వాటి జోలికి వెళ్ళవద్దు, కొంచెం సేపు గనుక ఆలోచన చేస్తే జరిగిందేదో మంచికే జరిగింది. జరగబోయేదేదో మంచికే జరుగుతుందన్న అభిప్రాయానికి వస్తారు. దాంతో సమస్యలు దూరం అవడానికి అవకాశం ఉంది.

సానుకూల ధృక్పథం ఉంటే ఏదైనా సాధ్యమవుతుంది.

### కోపాన్ని తగ్గించుకోండి...



విషయాలను అర్థం చేసుకునేం దుకు ప్రయత్నించండి. నేనే అంతా మోయాలా, చేయాలా అంటూ ముందస్తుగానే ఏదో ఊహించుకోకండి. ప్రధానంగా కాస్తంత విశ్రాంతిగా ఉండేందుకు ఉన్న అన్ని కోణాలను తెలుసుకోండి. మంచి గురువులు వద్ద మెడిటేషన్, యోగా, తాయ్‌చి, అలాగే ఒత్తిడిని జయించే వివిధ ప్రక్రియలను నిపుణుల వద్ద నేర్చుకోండి. అసలు ఎలాంటి గురువులు లేకుండానే ఒత్తిడికి దూరంగా ఉండడం మనస్సును అదుపులో పెట్టుకోవడం ద్వారా సాధ్యమవుతుంది.

అదెలా అంటే మనస్సుకు ఆలోచన చేసే భారం పెట్టకుండా ఉండడమే. క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. ప్రధానంగా తాజా ఆహారం, ఆరోగ్యకరమైన ఆహారం, సమతుల ఆహారం తినండి. ప్రధానంగా సమయ పాలన చాలా ముఖ్యం. సమయ పాలన పాటిస్తే చాలవరకు ఒత్తిడి ఉండదు. చేసే పనులకు సంబంధించి ప్రాధాన్యతా క్రమం ఏర్పాటు చేసుకోండి. వెనుకది ముందు, ముందుది వెనుక ఇలా పనులు చేయడమే గందరగోళానికి దారి తీస్తుంది. అనవసరపు పనిని ముందు తీసుకోవడం వల్ల ప్రధానంగా చేయాల్సిన పని వెనుక ఉండడం వల్ల ఒత్తిడిగా ఉంటుంది.

మీరు చేయలేం అనుకున్న పనిని ముట్టుకోవద్దు, మీ సామర్థ్యానికి మించిన పనిని ఎవరైనా చెబితే దానిని సున్నితంగా తిరస్కరించండి.

స్వీయం నియంత్రణ ను కోల్పోయినప్పుడు సైకాలజిస్ట్ వద్దకో, మానసిక వైద్యుడి వద్దకో, స్ట్రెస్ మేనేజ్‌మెంట్ కౌన్సెలర్లవద్దకో వెళ్ళండి. అయితే వారంతా ఆ అంశాలలో నిపుణులై ఉండాలి.

# ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి





- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణ లోని ఇవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ నెలవారీ తనిఖీ చేశారు.ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు.అత్యవసర సైరన్ మోగుతున్నది పరిశీలించారు. భద్రతా సిబ్బంది షిఫ్టుల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. చుట్టూ ప్రహారీ గోడ నిర్మాణం, ఎఫ్ఎల్సి చేపట్టుటకు కావాల్సిన ఏర్పాట్లు చేపట్టాలన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, ఆర్ అండ్ బి డిఇ లఖన్ నాయక్, ఎన్నికల డిటి అన్సారీ,ఆర్ అండ్ బి ఏఇ లలిత,అధికారులు తదితరులు ఉన్నారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకే ప్రజా బాట




**ముదిగొండ జనవరి 6 (ప్రజా జ్యోతి ):**గ్రామాల్లో విద్యుత్ సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించేందుకే విద్యుత్ శాఖ విన్నూతనంగా ప్రజా బాట కార్యక్రమం చేపట్టింది. వినియోగదారులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ను అందించే అందుకే ఈ ప్రజా బాట కార్యక్రమం... గ్రామస్తులు రైతుల వద్దతెలుసుకున్న సమస్యలు అప్పటికప్పుడు పరిష్కారమయ్యే వాటిని విద్యుత్ సిబ్బంది పరిష్కరిస్తారు, మిగతా సమస్యలు నిర్దేశిత సమయంలో పరిష్కరించడం జరుగుతుంది.ముదిగొండ మండలం గోకినపల్లి గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా బాట కార్యక్రమంలో ప్రజల వద్ద విన్నతులను స్వీకరించి కార్యక్రమం పై పలు సూచనలు చేసిన విద్యుత్ శాఖ ఏడిఏ రమ్య, పాల్గొన్న ఏఈ రామ కృష్ణ, సిబ్బంది శ్రీనివాసరావు, సుధాకర్, కరుణాకర్,భద్రం రైతులు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన నాయకులు

**కారేపల్లి, జనవరి 6, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని రేగులగూడెం గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను సర్పంచ్ ఈసం మోతీవీరస్వామి, జిల్లా కాంగ్రెసు నాయకులు అడ్డగొడ ఐలయ్యలు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. బిల్లు చెల్లింపులో ఎలాంటి ఇబ్బందులు ఉన్న తెలియజేయాలని కోరారు. సమస్యలను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీలో పేదలు బాధపడాల్సిన అవసరం లేదని, అర్హులుంటే వారికిఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ఎమ్మెల్లే హామి ఇచ్చారన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు బొర్ర స్వామి, ఇర్ప నర్సింహారావు, చేవుల భద్రయ్య, నల్లబోతు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## స్పెషల్ ఆఫీసర్ కి నూతన పాలకవర్గం అభినందన



**సత్తుపల్లి జనవరి06(ప్రజా జ్యోతి ):**మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో,గ్రామపంచాయతీ ఇటీవల ఏర్పడిన నూతన పాలకవర్గం మంగళవారం గత రెండు సంవత్సరాల నుండి బాధ్యతలు చేపట్టి, అనేక సేవలు అందించిన వై శ్రీనివాసరావు స్పెషల్ ఆఫీసర్ ను సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు,ఉప సర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, వార్డు సభ్యులు బొకేలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.వారు మాట్లాడుతూ స్పెషల్ ఆఫీసర్ పాలనలో,గ్రామానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పాలన అందించారని, ఆయన సేవలు మరువలేనివి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ పద్మ,వార్డు సభ్యులు ఉన్నారు.

## టీయూడబ్ల్యూజే(ఐజేయు) సింగరేణి మండల కమిటీ ఎన్నిక

- అధ్యక్షులుగా ఏపూరి, ప్రధాన కార్యదర్శిగా కొత్తూరి



**కారేపల్లి, జనవరి 6 ప్రజా జ్యోతి :** సింగరేణి మండల కేంద్రంలోని సీతారామ హోటల్లో టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) సింగరేణి మండల కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఏపూరి లక్ష్మీనారాయణ (ఆంధ్ర జ్యోతి), ప్రధాన కార్యదర్శిగా కొత్తూరి శ్రీనివాస్ (మన తెలంగాణ), ఉపాధ్యక్షులుగా కొండపల్లి వెంకటేశ్వర్లు (వార్త), కోశాధికారిగా బానోత్ బాలు నాయక్ (ఆంధ్రప్రభ),సహాయ కార్యదర్శిగా తేళ్ల శ్రీనివాసరావు( ప్రజా జ్యోతి )లను సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామని, జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటాలు చేస్తామని, సమస్యల సాధనే ప్రధాన ఎజెండాగా ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కందుల ప్రసాదరావు, ముక్క వెంకటేశ్వర్లు, బాదావత్ రాము, ధారావత్ కళ్యాణ్, కేతిమాల సురేష్, ఆదెర్ల నాగరాజు,గుగులోత్ శివ నాయక్ పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల సదస్సు సద్వినియోగం చేసుకోండి

- ఏ.డి.ఈ ప్రసాద్ బాబు



**సత్తుపల్లి జనవరి06(ప్రజా జ్యోతి ):**విద్యుత్ వినియోగదారుల సదస్సును సద్వినియోగం చేసుకోవాలని ఏ.డి.ఈ ప్రసాద్ బాబు మంగళవారం తెలియజేశారు. మండల పరిధిలోని గంగారం గ్రామంలో33/11 కె.వి సబ్ స్టేషన్ నందు సిజిఆర్ఎఫ్ 1 చైర్ పర్సన్ వేణుగోపాల చారి ఆదేశాల మేరకు సబ్ స్టేషన్ కార్యాలయం నందు ఈనెల 8వ తారీఖున, గురువారం విద్యుత్ వినియోగదారుల కోర్టు ఏర్పాటు చేయుచు న్నామని, విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. వినియోగదారులు ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 01:00వరకు ఫిర్యాదులు స్వీకరిస్తారని చైర్పర్సన్ తెలిపారు. దీనిలో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చడం, ఓల్టేజి హెచ్చు తగ్గుదల, డిస్ట్రిబ్యూటర్లో సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చటం, నూతన సర్వీసులు మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసులు పేరు మార్పు, వాడకానిగల అధిక మొత్తంలో బిల్లులు, కేటగిరి మార్పు,సర్వీస్ రద్దు, మొదలగు వాటికి సంబంధించిన,విద్యుత్ వినియోగదారులు రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చు అని తెలిపారు. కావున టి జి ఎన్ పి డి సి ఎల్ విద్యుత్ వినియోగదారులు,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్ వి వేణుగోపాల చారి సెల్ నెంబర్ 871248 131,కే. రమేష్ మెంబర్ టెక్నికల్ 871 2481314,ఎన్ దేవేందర్ నెంబర్ ఫైనాన్స్ 871248 1316 ఎం.రామారావు ఇండిపెండెంట్ నెంబర్ 8712481485 మొదలగు నెంబర్లను సంప్రదించవచ్చని కోరారు. ఈ విద్యుత్ వినియోగదారుల సదస్సు వల్ల సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయని, ప్రతి ఒక్కరు ఈ వినియోగదారుల సదస్సును వినియోగించుకొని,లబ్ధి పొందాలని ప్రసాద్ బాబు తెలియజేశారు.

## గ్రామ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడిగా మరికంటి నరేష్ ఏకగ్రీవ ఎన్నిక



**ముదిగొండ జనవరి 6( ప్రజా జ్యోతి )** :ముదిగొండ మండలం బాణాపురం గ్రామ పంచాయతీకి చెందిన గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడిగా మరికంటి నరేష్ ఏకగ్రీవ ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మరికంటి నరేష్ మాట్లాడుతూ.గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, యు వకులు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నా కర్తవ్యాన్ని నేను నిర్వహిస్తానని మీ అందరికీ హామీ ఇస్తున్నాను అన్నారు. పార్టీ కోసం పనిచేసే వారి కి పదవులు లభిస్తాయి అని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనతో మన గ్రామంలో కూడా పార్టీ కోసం పని చేసే వారికి పదవులు లభిస్తాయి అనడం దీనికి నిదర్శనం అన్నారు. గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు అందరినీ కలుపుకొని గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మీ అందరికీ మాట ఇస్తున్నాను అన్నారు. ఈ సందర్భంగా కొందరు యువకులు మాట్లాడుతూ. నరేష్ అన్నకి పదవి రావడం పార్టీ కోసం పని చేసే ఒక మంచి యువనాయకుడు నీ ఎన్నుకోవడం చాలా సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ చైర్మన్ గా పోకూరి



**సత్తుపల్లి జనవరి06(ప్రజా జ్యోతి ):**వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు సిద్దా సూర్యప్రకాశ రావు ఆదేశాలతో,వాసవి జిల్లా గవర్నర్ చారు గుండ్ల శ్రీనివాస్ సత్తుపల్లి పట్టణానికి చెందిన పోకూరి కృష్ణ ప్రసాద్ ని రీజియన్ చైర్మన్ గా నియమించినట్లు ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మల్టిపుల్ పోలిశెట్టి శ్రీ శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సత్తుపల్లి మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ మాట్లాడుతూ,వాసవి క్లబ్ సేవలు విస్తృతం చేయాలని కోరారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సోమిశెట్టి శ్రీధర్ , ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ గుండు శ్రీనివాసరావు, అత్తులూరి పురుషోత్తమరావు, వాసవి క్లబ్ సత్తుపల్లి అధ్యక్షులు కాటేపల్లి దుర్గారావు, గుండు ఉమామహేశ్వరరావు, గంగిశెట్టి జగదీష్ కుమార్, దోసపాటి ప్రసాద్,రతికంటి సత్యబాబు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## కాటన్ మంజాను మాత్రమే వినియోగించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- ఫ్లై గ్రీన్ పోస్టర్ ఆవిష్కరించిన అదనపు కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** సంక్రాంతి సందర్భంగా ఎగురవేసే పతంగులకు కాటన్ మంజా మాత్రమే వినియోగించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ తో కలిసి తెలంగాణ అటవీ శాఖ ఆధ్వర్యంలో తయారు చేసిన ఫ్లై గ్రీన్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రాబోయే సంక్రాంతి సందర్భంగా పతంగులు ఎగుర వేసే సమయంలో కాటన్ మంజా మాత్రమే వినియోగించాలని,పక్షులు, వైల్డ్ లైఫ్, మనుషులకు ప్రమాదం కల్గించే షార్ప్ సింథటిక్ మంజాను బ్యాన్ చేయడం జరిగిందని, దానిని ఎట్టి పరిస్థితుల్లో వినియోగించవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, ఎఫ్డిఓ మంజుల, తహసీల్దార్లు, ఫారెస్ట్, ఇరిగేషన్, రెవెన్యూ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల పార్టీ సిపిఐ

- సిపిఐ శత వసంత సంబరాల సభకు తరలి రండి.



**కారేపల్లి, జనవరి 6, ప్రజా జ్యోతి:** భారత గడ్డపై శతవసంతాలు పూర్తి చేసుకున్న బడుగు బల హీన వర్గాల ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి అన్నారు. శతవసంతాల ముగింపు బహిరంగ సభ జనవరి 18వ తారీఖున జరుగుతున్న నేపథ్యంలో బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరుతూ జిల్లా జాతీయ బృంద జాత మంగళవారం సింగరేణి మండలంలోని చీమలపాడు, గాదెపాడు మీదగా సింగరేణి మండల కేంద్రానికి చేరుకుంది. ఈ జాత ని ఉద్దేశించి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ 1925 కాన్పూర్లో ఆవిర్భవించి నేటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ నే అన్నారు. పేదలు బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ విద్యార్థి, యువజన, కార్మిక, రైతు, ప్రజా కళాకారులను, ప్రజా సంఘాలను నిర్మించి ప్రజలను చైతన్యపరిచిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ అని అన్నారు. లక్షలాది ఎకరాలు పేదలకు పంచి పోరాటాలకు అంకురార్పణ చేసిన పార్టీ సిపిఐ, సంపద ప్రజలందరికీ సమానంగా పంచబడాలన్నదే సిపిఐ లక్ష్యమని, సమ సమాజ స్థాపనకు ఎటువంటి త్యాగాలకైనా వెనకడుగు వేయని పార్టీ సిపిఐ అని అన్నారు. జనవరి 18వ తేదీన ఖమ్మం నగరంలో జరిగే శతవసంతాల ముగింపు బహిరంగ సభకు 40 దేశాల నుండి విదేశీ ప్రతినిధులు, 29 రాష్ట్రాల నుండి పార్టీ కార్యకర్తలు ఈ బహిరంగ సభలో పాల్గొంటారని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీ సానుభూతిపరులు భారీగా తరలివచ్చి ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ జాతకు జమ్ముల జితేందర్ రెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు, సీతామహాలక్ష్మి నాయకత్వం వహించగా ప్రజానాట్యమండలి బృందం ఆటపాటలతో ప్రజలను చైతన్య పరుస్తూ యాత్ర మండలంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎర్రబాబు, లతా దేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ, మండల కార్యదర్శి పాపినేని సత్యనారాయణ, జిల్లా సమితి సభ్యులు ఉంగరాల సుధాకర్, పుచ్చకాయల వెంకటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు పుచ్చకాయల శ్రీనివాసరావు, మండల కార్యవర్గ సభ్యులు రాయల రామారావు, వీరు నాయక్, వెంకట్ రెడ్డి,సయ్యద్ జానీ, పోతనబోయిన రవి, అమిర్ జానీ, పాటి అనంతరామయ్య, దుద్దుకూరు వెంకటేశ్వరరావు, బొమ్మగాని మహేష్, బాబు సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల అభివృద్దే లక్ష్యం

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్య నారాయణ గౌడ్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య అధ్యక్షతన నిర్వహించిన ఎస్ సి సెల్ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, విశిష్ట అతిథిగా రాయల నాగేశ్వరరావులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా లోని జిల్లా ఎస్ సి సెల్ కమిటీ సభ్యులు,అన్ని మండల ఎస్ సి సెల్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించనైనది.అనంతరం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తరుపున గెలిచిన 70 మంది దళిత సర్పంచ్ లకు జిల్లా ఎస్ సి సెల్ ముఖ్య అతిథులుగా హజరైన నూతి సత్యనారాయణ గౌడ్, రాయల నాగేశ్వరరావు లతో కలిసి సన్మానించనైనది.ఈ సందర్భంగా మాట్లాడుతూ మన కాంగ్రెస్ ప్రభుత్వంలో దళిత సర్పంచ్ లగా ఎన్నిక కావడానికి తోడ్పడిన రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహచర మంత్రివర్గ సభ్యులకు, శాసన సభ,శాసనమండలి సభ్యులకు కృతజ్ఞతాభివందనాలు తెలియజేసినారు.అదే విధంగా జిల్లాలో ఎస్ సి సర్పంచ్ ల గెలుపుకు కారకులైన నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా సర్పంచ్ లుగా ఎన్నికైన అందరూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని తద్వారా కాంగ్రెస్ పార్టీని పటిష్టపరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర యస్ సి సెల్ కన్వీనర్ దర్జీ చెన్నారావు, రాష్ట్ర కిసాన్ నాయకులు దాసరి దానియేలు,జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు,జిల్లా యువజన కాంగ్రెస్,సేవాదళ్ అధ్యక్షులు వేజెండ్ల సాయి కుమార్, సయ్యద్ గౌస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్ ముళ్ళపూడి సీతారాములు, కొందూరి కిరణ్,యన్ ఎస్ యు ఐ నాయకులు యశ్వంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెం లో గోపాలమిత్ర పశు వైద్య శిబిరాన్ని మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 58 పశువులకు చూడి పరీక్షలు , 20 దూడలకు నట్టల మందులు, 22 పశువులకు సాధారణ పశు వైద్య సేవలు చేయడం జరిగినది. శ్రీ బైరు హరినాథ్ బాబు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తున్న గర్భకోశ వ్యాధి నివారణ పశు వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని, అలాగే వివిధ ప్రభుత్వ పథకాలను (వ్యాధి నిరోధక టీకాలు మరియు గొర్రెలు మేకలలో నట్టల మందులు, పశువుల ఆసుపత్రి సేవలు) ఉపయోగించుకోవాల్సిందని కోరనైనది. ఇట్టి కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, చిన్నబోయిన వెంకటనారాయణ, మాజీ సర్పంచ్ గోనే భుజంగ రెడ్డి , మహమ్మద్ మౌలానా , ఖమ్మం రూరల్ పశు వైద్యాధికారి డాక్టర్ అనంతు హరీష్ , గోపాలమిత్ర సూపర్వైజర్ వేల్పుల నాగేశ్వరరావు, పశు వైద్య సిబ్బంది రవికుమార్, కాజా,పాషా, హుస్సేన్, అలీ, వినయ్, సందీప్, మరియు రైతులు పాల్గొన్నారు.

## గ్రేస్ సర్వీస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో బ్లాంకెట్స్ పంపిణీ




**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని తేదీ 5. 1 . 2025 తేదీన గ్రేస్ సర్వీస్ సొసైటీ ఖమ్మం వారి ఆధ్వర్యంలో జడ్పిహెచ్ఎస్ ఎదులపురం మరియు ఎంపీపీఎస్ పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు 450 మంది పిల్లలకు మరియు పాండురంగాపురం లోనే 550 పిల్లలకు మొత్తం 1000 మంది పిల్లలకు బ్లాంకెట్స్, టెడ్డీబేర్స్ మరియు ఇతర బొమ్మలను ఉచితంగా పంపిణీ చేశారు. గ్రేస్ సర్వీస్ సొసైటీకి చెందిన జాన్, మరియు హెచ్ఎం లు భాస్కరరావు , విజయలక్ష్మి , ప్రేమలత మరియు టీచర్స్ అందరూ పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎర్రబోడు పాలకవర్గం



**కారేపల్లి, జనవరి 6, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం ఎర్రబోడు గ్రామంలో నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచ్ ఈసాల అలివేలు మంగా నాగేశ్వర రావు, ఉప సర్పంచ్ కడియాల రమాదేవి సుధాకర్, మంగళవారం పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఎర్రబోడు నుండి ఊటుకూరు, మాణిక్యారం వెళ్లే రహదారులలో రోడ్డుపక్క ఏపుగా పెరిగిన చెత్తాచెదారాన్ని, ముళ్ళ పొదలను జెసిబి తో తొలగించి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఈసాల అలివేలు మంగ , ఉప సర్పంచ్ కడియాల రమాదేవి లు మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా తమ పాలకవర్గం పనిచేస్తుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, సొసైటీ మాజీ చైర్మన్ ఈసాల నాగేశ్వరరావు, కిసాన్ కేత్ మండల అధ్యక్షుడు కడియాల సుధాకర్, ఎర్రబోడు గ్రామ కాంగ్రెస్ నాయకులు దమ్మాలపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గాదెపాడులో త్రాగునీటి ఎద్దడికి ముందస్తు చర్యలు



**కారేపల్లి, జనవరి 6, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం గాదెపాడులో వేసవీ త్రాగునీటి ఎద్దటి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టుతున్నట్లు సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ తెలిపారు. మంగళవారం గాదెపాడులో మంచినీటి సరఫరా పైప్ లైన్ నిర్మాణ పనులు సర్పంచ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో సమస్యలపై దృష్టి పెట్టి వాటి పరిష్కారంకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజలకు తన నిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేస్తానన్నారు.

# చరిత్రలో నిలిచిపోయేలా సిపిఐ సభ

- 20న జాతీయ స్థాయి సెమినార్
- 12న కవి సమ్మేళనం
- బహిరంగ సభకు హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, డి. రాజా
- ర్యాలీలు, సభలు, సమావేశాలతో విస్తృత ప్రచారం
- ఆహ్వాన సంఘ కార్యదర్శి భాగం




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** చరిత్రలో నిలిచిపోయేలా సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ జనవరి 18న నిర్వహిస్తున్నట్లు సిపిఐ జాతీయ సమితి –సభ్యులు, శతాబ్ది ఉత్సవాల ఆహ్వాన సంఘ కార్యదర్శి బాగం హేమంతరావు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు దక్షిణాది రాష్ట్రాల నుంచి –లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం సిపిఐ కార్యాలయంలో ఏపూరి లతాదేవి అధ్యక్షతన జరిగిన –సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో జాతీయ స్థాయి సభ జరగడం ఇదే మొదటిసారి అని వందేళ్ల సిపిఐ సమర చరితను నేటి తరానికి తెలియజేయడంతో పాటు సమకాలిన రాజకీయ పరిస్థితులు, మతోన్మాద ప్రమాదం, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు –తదితర విషయాలను నేటి తరానికి తెలియజేసి భవిష్యత్తు పోరాటాలకు కార్యోన్ముఖులను చేసేందుకు ఈ సభ దోహదపడుతుందన్నారు. ఖమ్మం ఎస్ఆర్అండ్బిజి ఎన్ఆర్ కళాశాల మైదానంలో జరిగే ఈ సభకు అన్ని రాష్ట్రాల నుంచి సిపిఐ నాయకులు హాజరుకానున్నట్లు ఆయన –తెలిపారు. జనవరి 19 నుంచి 21 వరకు జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఖమ్మం సప్తపది ఫంక్షన్హాల్లో జరుగుతాయన్నారు. 18న బహిరంగ –సభ సందర్భంగా స్థానిక పెవిలియన్ మైదానం నుంచి 15వేల జనసేవాదళ్ కార్యకర్తలు కవాతు చేస్తారని వీరితో పాటు కళాకారులు వృత్తి సంఘాలకు ప్రాతినిధ్యంవహిస్తూ ప్రజా సంఘాల కార్యకర్తలు ఆయా వృత్తుల వేషధారణలతో పాల్గొంటారని హేమంతరావు తెలిపారు. శతాబ్ది –ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18న జరిగే సభ జయప్రదం కోరుతూ ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించినట్లు =ఆయన తెలిపారు. కరపత్రాలు, పోస్టర్లు, జీపుజాతాల ద్వారా ప్రచారం జరిగిందన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో గడిచిన నాలుగు రోజులుగా జీపుజాతాలు నిర్వహించామని ఎనిమిదిన అన్ని మండలాల్లో మోటార్ సైకిల్ ర్యాలీలు జరుగుతాయని తొమ్మిదిన జిల్లా కేంద్రం ఖమ్మంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ ఉంటుందన్నారు. 10 నుంచి 14 వరకు కళారూపాల ప్రదర్శనలు ఉంటాయని ఆయన –తెలిపారు.

**20న జాతీయ స్థాయి సెమినార్:** ఖమ్మంలో జనవరి 20న జాతీయ స్థాయి సెమినార్ నిర్వహించడం జరుగుతుందని ఈ సెమినార్కు అన్ని వామపక్షాల జాతీయ నాయకులు హాజరుకానున్నారని హేమంతరావు తెలిపారు. సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజా, సిపిఎం జాతీయ కార్యదర్శి ఎంఏ బేబి, వామపక్షాల నేతలు –దీపాంకర్ భట్టాచార్య తదితరులు పాల్గొననున్నారని ఆయన తెలిపారు. భారతదేశంలో వామపక్ష ఉద్యమం ఎదుర్కొంటున్న సవాళ్లు అనే –అంశంపై జాతీయ స్థాయి సెమినార్ జరుగుతుందన్నారు. 12న కవి సమ్మేళనం సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను పురస్కరించుకుని జనవరి 12న స్థానిక డిపిఆర్సి భవనంలో కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు హేమంతరావు తెలిపారు. ఈ కవి సమ్మేళనానికి ప్రముఖ కవులు సుద్దాల అశోక్ తేజ, కెవిఎల్ తో పాటు అభ్యుదయ కవులు ఖమ్మం జిల్లాకు చెందిన కవులందరిని ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమానికి సంబంధించి రచనలను సేకరించడం జరిగిందని తెలిపారు. ప్రత్యేక కవితల సంకలనాన్ని విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. జనవరి 17న జాతీ య స్థాయి ఎద్యుకేషన్ సబ్ కమిటీ సమావేశం అంతకు ముందు ప్రత్యేక కళారూపాల ప్రదర్శన జరుగుతుందని హేమంతరావు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, వివిధ ప్రజా సంఘాల బాధ్యులు, ఆహ్వాన సంఘ విభాగాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అన్నివేళలా అందుబాటులో విద్యుత్ శాఖ అధికారులు

- డిఇ రాములు.



**కల్లూరు జనవరి 6 ప్రజా జ్యోతి:** కొల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో విద్యుత్ శాఖ అధికారులు అవగాహన సదస్సును కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సత్తుపల్లి సబ్ డివిజన్ అధికారి రాములు. మంగళవారం కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామ పంచాయతీలోని ప్రజలందరికీ విద్యుత్ శాఖ అధికారులు చేపట్టిన ప్రజాబాట కార్యక్రమములో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు, ప్రజా బాట భాగంగా చంద్రుపట్ల గ్రామ పంచాయతీ ఆఫీస్ ఆవరణంలో జరిగిన అవగాహన సదస్సులో విద్యుత్ అధికారులు పాల్గొని ప్రజా బాట ద్వారా గ్రామానికి జరిగే ఉపయోగాలు తెలిపారు. దానికి వెంటనే స్పందించిన గ్రామ సర్పంచ్ కాటమనేని విజయలక్ష్మి గ్రామంలో అవసరమైన మిడిల్ పోల్స్ అడిగారు. విద్యుత్ శాఖ అధికారులు ఏడు స్తంభాలను వెంటనే మంజూరు చేసి అవసరమైన ప్రదేశాలలో వాటిని నిలబెట్టారు, అదేవిధంగా రెండు ఇనుప స్తంభాలను కూడా మార్చడం జరిగింది, వెంటనే స్పందించిన అధికారులకు గ్రామపంచాయతీ పాలకవర్గం కృతజ్ఞతలు తెలుపుతూ, అభినందించారు ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డివిజన్ అధికారి రాములు, పెనుబల్లి సబ్ డివిజన్ అధికారి రామారావు, కల్లూరు మండల విద్యుత్ శాఖ అధికారి మహేంద్ర బాబు, లైన్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ, లైన్ మెన్ జమీల్ గ్రామ పెద్దలు కాటమనేని వెంకటేశ్వరరావు, గొల్లమందల ప్రసాద్, కొమ్మినేని.రాము, పైళ్ల విశ్వనాథం గ్రామ ఉపసర్పంచ్ పైళ్ల రాధాకృష్ణ, వార్డు సభ్యులు వల్లభనేని రవి, జినుగు విజయదాస్, గొల్లమందల వెంకటేశ్వర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారి పర్యటనను విజయవంతం చేయండి

- మాజీ ఎమ్మెల్యే సండ్ర
- మండల నాయకులు భారీగా తరలిరండి- సండ్ర



**వేంసూర్ జనవరి 6 ప్రజాజ్యోతి:** బుధవారం నాడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారు ఖమ్మంలో పర్యటించనున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన గ్రామ సర్పంచులు, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం 07/01/2025 బుధవారం నాడు. ఉదయం10 గంటలకు ఖమ్మం తెలంగాణ భవన్లో నిర్వహించబడనుంది. ఈ సందర్భంగా వేంసూరు మండలంలో బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు.

## యాసంగి సీజన్ కు ఎరువుల కొరత లేదు

- మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి



**పాలేరు ఆర్.సి. జనవరి06 ప్రజా జ్యోతి:** వ్యాసంగి సీజన్ కు ఎరువులు కొరతలేదని కూసుమంచి మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి తెలిపారు. మంగళవారం కూసుమంచి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో యూరియా పంపిణీ చేస్తున్న కేంద్రాలు పరిశీలించి ఆమె మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా సరఫరా చేస్తున్నమని తెలిపారు. అలాగే రైతులు లైన్లో ఉన్నప్పుడు ఎండ తగలకుండా టెంట్లు తాగునీటి సౌకర్యం సైతం ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎరువుల సరఫరా వ్యవస్థపై జిల్లా కలెక్టర్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యవేక్షణలో నిరంతరం చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా రైతులకు తమ మొబైల్ ఫోన్ నుంచే యూరియాను ఇంటి వద్ద నుంచే బుక్ చేసుకున్న సౌకర్యం ఉందని ఆమె తెలిపారు. రసీదు ఇవ్వని దుకాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

## యాసంగి సాగుకు అన్నదాతలకు అందుబాటులో యూరియా

- ప్రశాంతంగా యూరియా పంపిణి
- వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి



**పాలేరు ఆర్.సీ జనవరి06 ప్రజా జ్యోతి:** యాసంగి పంట సాగుకు యూరియా ఇ బ్బంది లేకుండా రైతులకు కూసుమంచి మండలంలో వివిధ గ్రామాల్లో యూరి యా పంపిణీ ప్రశాంతంగా జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధి కారి రామడుగు వాణి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి కూసుమంచి మండలంలోని లోక్య తండా గట్టు సింగారం, జుజ్జులరావు పేట, తురుకగూడెం, గైగొల్లపల్లి చౌట పల్లి, జీళ్ళచెరువు, చేగొమ్మ, జక్కేపల్లి పెరికసింగారం గ్రామాలలో యూరియా పంపిణీ కార్యక్రమములో ఆమె పాల్గొని ప్రశాంతమైన వాతావరణంలో యూరియా పంపిణీ చేశామని ఆమె తెలిపారు. యూరియాను ప్రైవేటు, ప్రభుత్వ దుకాణాల్లో ఎమ్మార్పీ ధరలకే విక్రయించడం జరుగుతుందని ఎవరైనా డీలర్లు వాటిని ఎమ్మార్పీ కంటే ఎక్కు వ విక్రయించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. యూరియా పంపిణీ కేంద్రంలో రైతులు మాట్లాడుతూ వానాకాలంలో ఏర్పాటుచేసిన సొసైటీ సబ్ సెంటర్ల ద్వారా యూరియా పంపిణీ ఈసారి ఒక్కో గ్రామానికి ఒక్కరోజు కేటాయించి పంపిణీ చేస్తున్నందున తమకు సౌకర్యవంతంగా ఉందని రైతులు తమ అభిప్రాయాన్ని వెల్లడించారు.అలాగే జుజ్జులరావు పేట గ్రామానికి చెందిన శ్రీరాముల రాము బానోతు శ్రీను అనే రైతులు మాట్లాడు తూ యూరియా పంపిణీలో గ్రామాల వారీగా విభజించి ఒక్కో రోజు ఒక గ్రామానికి యూరియా అందిస్తున్న విధానం బావుందని, యూరియా పంపిణీలో టెం టు, కుర్చీలు కూడా ఏర్పాటు చేయడంతో తమకు సౌకర్యవంతంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** సైబర్ నేరాలు .తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బోనకల్ శాఖ ఆధ్వర్యంలో నాబార్డు వారి ప్రోత్సాహం తో కళాజాత కళాకారులు ఆర్థిక అక్షరాస్యత సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం పెద్దబీరెల్లి గ్రామం లో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బ్రాంచ్ మేనేజర్ ఏ . శ్రవణ్ కుమార్ , ఫీల్డ్ ఆఫీసర్ బి. సురేష్ ,సిబ్బంది ఆర్ . భిక్షం, గ్రామ సర్పంచ్ చింతల చెర్వు.కోటేశ్వరరావు గ్రామ దీపిక



యనమద్ది రాజకుమారి, సి ఎస్ పి వెంకన్న గ్రామ ప్రజలు పాల్గొన్నారు. బ్యాంక్ లావాదేవీలు గురించి అవగాహన సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు గురించి



వినూత్నంగా కళాకారులు ప్రజలకి అర్థమయ్యే రీతిలో ప్రదర్శన ద్వారా తెలియచేశారు.